ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 07-09-2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా వినాయక నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా ముగియడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

2. యూరియా గురించి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని , ప్రభుత్వం అర్హులైన రైతుల ందరికి ఇస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

3. తెలంగాణ విమోచన ఉత్సవాలను ఈ నెల 17వ తేదీన సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా జరుపుతామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు చెప్పారు.

4. దేశంలో ఆదివారం సైకిల్ తొక్కడం ఒక ఉద్యమంగా మారిందని యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయ అన్నారు.

రేవంత్ రెడ్డి నిమజ్జనం

హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా వినాయక నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా ముగియడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తొమ్మిది రోజులపాటు భక్తులు గణ నాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలుచేసి ఘన వీడ్కోలు పలికారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తొమ్మిది రోజులపాటు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, అత్యంత భక్తి శ్రద్ధలతో శోభాయాత్ర ప్రశాంతంగా సాగడంలో అహర్నిశలు పనిచేసిన పోలీసు , రెవెన్యూ, విద్యుత్, రవాణా, మున్సిపల్, పంచాయతీ రాజ్ పారిశుధ్య , ఇతర శాఖల అధికారులు , సిబ్బందికి, ఉత్సవ కమిటీల సభ్యులు , మండపాల నిర్వాహకులు, క్రేన్ ఆపరేటర్లు, భక్తులు అందరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు..

DESK

యూరియా

యూరియా గురించి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గుజరాత్ మధ్యప్రదేశ్ లనుంచి యూరియా దిగుమతి చేసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావు పేటలోని పామాయిల్ ఫ్యాక్టరీని మంత్రి ఈరోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈనెలలోనే 2 లక్షల టన్నుల యూరియా దిగుమతి చేసుకుంటున్నామని ... దిగుమతి చేసుకుంటున్న యూరియాను వివిధ జిల్లాలకు పంపిణీ చేస్తున్నామని మంత్రి వివరించారు. రష్యా యుద్ధం వల్ల ఎర్ర సముద్రం మూసివేయటంతో మన దేశానికి యూరియా దిగుమతి నిలిచిపోయిందని తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ దేశానికి హబ్‌గా మారనుందని మంత్రి పేర్కొన్నారు. . రైతులు ఆత్మ గౌరవంతో ఆరోగ్యంగా ఉండేది ఒక్క వ్యవసాయ రంగమేనని ఆయన

చెప్పారు. రాబోయే రోజుల్లో రైతులకు మంచి భవిష్యత్ ఉందని తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు.

DESK

**SHIVRAJ - GST FARMERS**

కొత్తగా ప్రవేశపెట్టిన GST శ్లాబులు రైతులకు ప్రయోజనం చేకూరుస్తాయని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అభిప్రాయపడ్డారు. భోపాల్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్కరణలు వ్యవసాయ రంగంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని వివరించారు. వ్యవసాయ పరికరాలపై GST రేట్ల తగ్గింపు వ్యవసాయ ఖర్చును తగ్గిస్తుందని, తద్వారా రైతుల లాభాలు పెరుగుతాయని అన్నారు. జీవ రసాయనిక ఎరువులు, సూక్ష్మ పోషకాలపై GST తగ్గిందని, ఇది రైతులకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా రసాయన ఎరువుల నుండి జీవ రసాయన ఎరువుల వైపు మళ్లడానికి ప్రోత్సహిస్తుందని చౌహాన్ చెప్పారు.

**NSD**

ఎర్రబెల్లి.. యూరియా రియాక్షన్

రాష్ట్రంలో ఎరువుల కొరత తీవ్రంగా ఉంటే , ఎరువులు ఉన్నాయని , ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడం సిగ్గుచేటని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఈ రోజు ఆయన వరంగల్ లో ఎరువుల సమస్యపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ పెట్టి రైతులకు ఎరువులు అందించామని , ఆ పని ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు చేయలేకపోయిందని దయాకర్ రావు ప్రశ్నించారు.

వరంగల్ జిల్లా PTC

అడ్లూరి లక్ష్మణ్

ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించాలని ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మర్రిమడ్లలోని ఏకలవ్య మోడల్ స్కూల్‌లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి పోటీలను ఆయన నిన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

వాయిస్ బైట్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్

PTC RJ SRCL

కేటీఆర్

గడిచిన 10 సంవత్సరాలు తెలంగాణకు స్వర్ణయుగం అని బీఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో సమగ్ర , సమన్విత, సమతుల్య అభివృద్ధి మోడల్ ద్వారా తెలంగాణ రాష్ట్రం స్వతంత్ర భారత చరిత్రలో ఎప్పుడూ లేని మార్పును సాధించిందని ఈరోజు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ లో పోస్ట్ చేశారు. 2014లో రాష్ట్రం ఏర్పడినప్పుడు తలసరి ఆదాయం 1 లక్ష లోపే ఉండేదని ..... 2024-25 నాటికి ఆ సంఖ్య 3.87 లక్షలకు పెరిగిందని , ఇది దేశంలోనే అత్యధికమని వెల్లడించారు. ఈ అపూర్వ విజయానికి కారణం మాజీ ముఖ్యమంత్రి కే. చంద్ర శేఖర రావు దూరదృష్టి అని కేటీఆర్ అన్నారు.

DESK

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

ఈ నెల 17వ తేదీన తెలంగాణ విమోచన ఉత్సవాలను సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా జరుపుతామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు చెప్పారు. ఆయన నిన్న హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో తెలంగాణ విమోచన ఉత్సవాలకు సంబంధించిన సమీక్ష నిర్వహించారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాల్సిన బీఆర్ఎస్ , కాంగ్రెస్ ప్రభుత్వాలు విస్మరించడంతో మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వం ఉత్సవాలను నిర్వహిస్తోందని , ఈసారి కూడా 'కేంద్ర సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఈ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో పాటు పలువురు కేంద్ర మంత్రులు , మహారాష్ట్రకు చెందిన మంత్రులు హాజరవుతారని ఆయన వివరించారు. పెరేడ్ గ్రౌండ్ సమీపంలోని కంటోన్మెంట్ పార్కులో మాజీ ప్రధానమంత్రి దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయీ విగ్రహాన్ని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఆవిష్కరిస్తారన రామచంద్రరావు తెలిపారు.

DESK

**FIT INDIA-MANDAVIYA**

దేశంలో ఆదివారం సైకిల్ తొక్కడం ఒక ఉద్యమంగా మారిందని యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయ ఈరోజు అన్నారు. ఫిట్‌గా ఉండటానికి, స్వదేశీని ప్రోత్సహించడానికి 50 మందికి పైగా ఎంపీలు ఈ కార్యక్రమంలో పాల్గొని, దేశానికి స్వదేశీ సందేశాన్ని వ్యాప్తి చేశారని ఆయన అన్నారు. న్యూఢిల్లీలో భారత రైల్వేల సహకారంతో గర్వ్ సే స్వదేశీ అనే ఇతివృత్తంతో ఈ రోజు జరిగిన ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మంత్రి ఈ విషయం చెప్పారు. దేశవ్యాప్తంగా ఎనిమిది వేలకు పైగా ప్రదేశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన వివరించారు. సైక్లింగ్ ఫిట్ ఇండియా సందేశమని ఆయన అన్నారు. దీనివల్ల ఉత్తమ వ్యాయామ ఫలితాలు

లభిస్తాయని పేర్కొన్నారు. కాలుష్యానికి ఇది పరిష్కారమని ఆయన అన్నారు. జీఎస్టీ సంస్కరణల గురించి మాట్లాడుతూ.. సైకిళ్లపై జీఎస్టీని 18 శాతం నుండి 5 శాతానికి తగ్గించినట్లు మంత్రి చెప్పారు.

**NSD**

వరంగల్ వర్షాలు

వరంగల్ హన్మకొండ జిల్లాల్లో ఈరోజు ఉదయం ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షానికి పలు కాలనీలు జలమయం అయ్యాయి. హన్మకొండలోని బస్టాండ్ , చౌరస్తా, హనుమాన్ జంక్షన్ నీట మునిగాయి. వరంగల్ ప్రాంతంలోని అండర్ బ్రిడ్జి కిందికి భారీగా వర్షపు నీరు చేరుకుంది. ఆ ప్రాంతం నుంచి వెళ్లే బస్సులు నీటిలో చిక్కుకుపో యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు తాళ్ల సాయంతో నీటిలో చిక్కుకుపోయిన బస్సుల నుంచి ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.

PTC WGL

వాతావరణం

రాష్ట్రంలో రాగల ఐదురోజులు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు అక్కడక్కడా కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ శాఖ పేర్కొంది. ఈ మేరకు వర్షాలు కురిసే జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షం పడే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని.. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించింది.

DESK

మానవ హక్కుల కమిషన్-నల్గొండ

చిన్నారులు గొప్పవారు కావాలనే పట్టుదల , సంకల్పంతో చదువుకోవాలని , ఎవరి భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉంటుందని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ షమీం అక్తర్ అన్నారు. నిన్న సాయంత్రం నల్గొండ జిల్లా కేంద్రంలోని పానగల్ లోని అనాథ పిల్లల వసతి గృహం , చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ ను జస్టిస్ షమీమ్ అక్తర్ దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా షమీ అక్తర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు కష్టపడి చదివితేనే ముందుకు వెళ్తారని.. చదువుకునేందుకు ప్రభుత్వం అనేక అవకాశాలు , సౌకర్యాలను కల్పిస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కేంద్రం ద్వారా 500 మందిని చదివించి అభివృద్ధి చేయడం చాలా గొప్ప విషయమని ఆయన అన్నారు..

పీటీసీ నల్లగొండ జిల్లా

గ్రహణం లీడ్

ఈ రోజు రాత్రి సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పతుంది. రాత్రి 8 గంటల 58 నిమషాలకు చంద్రగ్రహణం ప్రారంభమవుతుంది . రాత్రి 11 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల 22 నిమిషాల వరకు సంపూర్ణ గ్రహణం ఉంటుంది. తెల్లవారుజామున 2 గంటల 25 నిమిషాలకు గ్రహణం వీడుతుంది. ఈ అరుదైన ఖగోళ సంఘటనను ప్రపంచ జనాభాలో సుమారు 85 శాతం మంది.. అంటే దాదాపు 700 కోట్లమంది వీక్షించగల అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

DESK

గ్రహణం వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని చంద్ర గ్రహణం కారణంగా ఈరోజు మధ్యాహ్నం నుంచి మూసి వేశారు. తిరిగి రేపు ఉదయం 3 గంటల

.45 నిమిషాలకు తెరిచి సంప్రోక్షణ అనంతరం భక్తులకు దర్శన అవకాశాలు కల్పించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు.

PTC RJSRCL

గ్రహణం.. భద్రాచలం

చంద్ర గ్రహణం కారణంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని ఈరోజు మధ్యాహ్నం ఒంటిగంటకు మూసివే శారు. రేపు తెల్లవారు జామున 3 గంటల తర్వాత ఆలయ శుద్ధి, సంప్రోక్షణ, ఇతర పూజాదికారు నిర్వహించి ఉదయం 7న్నర గంటల కు భక్తులకు సర్వ దర్శనాలు ప్రారంభం అవుతాయి.

PTC BDD KTDM

గ్రహణం యాదాద్రి

ఈ రోజు ఏర్పడే సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ప్రధాన ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలను మూసివే స్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి వెంకట్రావు తెలిపారు. ఈ రోజు మధ్యాహ్నం 12 గంటలకు ఆలయాన్ని మూసి వస్తామని ...రేపు తెల్లవారు జామున మూడు న్నర గంటలకు సంప్రోక్షణ ఇతర పూజల అనంతరం ఉదయం ఎనిమిదిన్నర నుండి భక్తులకు సర్వదర్శనాలకు అనుమతిస్తామని ఆయన తెలిపారు.

PTC YDD BNG

గ్రహణం ఆసిఫాబాద్

చంద్రగ్రహణ కారణంగా ఆసిఫాబాద్ జిల్లా లోని ప్రధాన ఆలయాలైన గంగాపూర్ వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు , ఈస్గాం శివ మల్లన్న ఆలయాన్ని

మూసివేస్తున్నట్లు ఆలయ ఈవోలు బాపురెడ్డి , వేణుగోపాలరెడ్డి వేరు వేరు ప్రకటనలో పేర్కొన్నారు.

ఆసిఫాబాద్ జిల్లా.... పిటిసి